ప్రజాశక్తి
శనివారం 23 సెప్టెంబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి నరసింహారావు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే

ఉద్యమం ఉధృతం

రౌండ్‌టేబుల్‌లో నేతల హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును సక్రమంగా పని చేయించి, పెండింగ్ క్లయిమ్‌లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం హెచ్చరించింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు పి అప్పారావు అధ్యక్షతన స్థానిక బాలోత్సవ భవన్‌లో శుక్రవారం యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమవేశంలో యూనియన్ నాయకులు, బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సిపిఎం, సిపిఐ, జనసేన తదితర పార్టీలకు చెందిన నాయకులు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ న్యాయమైన భవన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వారికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న

(మిగతా 6లో)

సింగ్‌నగర్ వాసుల కష్టాలు చూతము రారండి..!

ఆర్‌యుబి నిర్మించాలి : ధర్నాలో సిపిఎం నేత బాబూరావు

వాంబేకాలనీ రైల్వే ట్రాక్ వద్ద ప్రజలు అవస్థలు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ అజిత్‌సింగ్ వాంబే కాలనీలో రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయకపోగా, ఉన్న రహదారిని అధికారులు ధ్వంసం చేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో రైల్వే ట్రాక్ పక్కన నడిచిన ప్రజల నుండి పోలీసులు భారీగా జరిమానాలు విధించగా....తాజాగా అధికారులు బుల్డోజర్లతో రహదారికి గండి కొట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందిపడుతున్నా స్థానిక ఎంఎల్ఎ మల్లాది విష్ణు వర్ధన్ నోరు మెదపకపోవడం మరింత విమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వం, అధికారుల చర్యపై స్థానికులు నిరసన తెలిపారు. వీరికి సిపిఎం నేతలు అండగా నిలిచారు. విజయవాడ వాంబే కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు గడిచింది. నగర విస్తరణ నేపథ్యంలో ఆ ప్రాంతంలో జనాభా విపరీతంగా పెరిగారు. ఎక్కువగా సామాన్యులను నివాసం ఉండే వాంబేకాలనీపై అధికారులు శీతకన్ను వేశారు. అక్కడి ప్రజలు రాకపోకలు సాగించేందుకు రైల్వే అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని పాలకులు హామీ ఇచ్చారు. కానీ ఏళ్లు గడుస్తున్నా ఆ హామీలను అమలు చేయలేదు. మరోవైపు అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, వాంబేకాలనీ, న్యూరాజరాజేశ్వరిపేట తదితర ప్రాంతాల వారితోపాటు నూజివీడువైపు వెళ్లే ప్రజలు నిత్యం అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైవోవర్‌పై నుండి రాకపోకలు సాగిస్తారు. దీంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయి తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ

(మిగతా 6లో)

వాంబేకాలనీ రైల్వే ట్రాక్ వద్ద ప్రజలు అవస్థలు

రైల్వే ట్రాక్ వద్ద ధర్నా

ప్రభుత్వ దుశ్చర్యకు నిరసనగా స్థానికులు ఆందోళన చేపట్టారు. రైల్వే ట్రాక్ వద్ద ధర్నా చేశారు. అధికారుల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్థానికుల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మద్దతు తెలిపి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబూరావు

(మిగతా 6లో)

ధర్నాలో బాబూరావు తదితరులు

నర్సరీని నమ్మి మోసపోయిన మిర్చి రైతు

ప్రజాశక్తి - గంపలగూడెం : తన ఆరు ఎకరాల్లో మిర్చిసాగు చేసే నిమిత్తం నారు పెంచేందుకు ఓ నర్సరీ యజమానికి విత్తనాలు ఇస్తే వాటిని నాశడం చేశాడని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తిరువూరు మండలం ఎర్రమడు గ్రామానికి చెందిన తోట కోటేశ్వరరావు కథనం ప్రకారం...తోటమూల–మేడూరు మధ్యలో గల లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీలో మిర్చి నారు పెంచేందుకుగాను నర్సరీ యజమానికి కోటేశ్వరరావు విత్తనాలు ఇచ్చాడు. రెడ్సన్ పావుకిలో, ఈగ్ లాట్ 50 గ్రాములు, కోక్ లీ 50 గ్రాముల విత్తనాలను పెంచేందుకు సదరు నర్సరీ యజమాని హనుమంతరావు అంగీకరించాడు. ఒక మొక్కకు 60 పైసల చొప్పున సస్య రక్షణ చర్యలు తీసుకొని, సంరక్షించి ఇచ్చేందుకు అంగీకరించాడు. అనంతరం రెండుసార్లు నర్సరీ వద్దకు వెళ్లి చూడగా, అప్పటికి నారు బాగానే ఉంది. మరోసారి మొక్కలు వేసేందుకు అనువుగా ఉన్న సమయంలో వెళ్లగా, ఇంకా మొక్కలు అందుబాటులోకి రాలేదని నర్సరీ యజమాని తెలిపాడు. ఆ తర్వాత కొంత సమయం బెట్ట రావడంతో కోటేశ్వరరావు 15 రోజులు ఆగి వెళ్లాడు. అయితే నారు మొక్కలు పూర్తిగా ఎర్రబారిపోయి ఉన్నాయి. అదేమని హనుమంతరావును ప్రశ్నిస్తే...తాను చేసేదేముందంటూ దాబాయించాడు. తనకున్న ఆరు ఎకరాలను మిర్చి మొక్కలు వేసేందుకు సిద్ధం చేసుకున్నా నర్సరీ యజమాని మొక్కలు ఇవ్వలేదు. 25 వేల మొక్కలకుగాను 6 వేల మొక్కలు మాత్రమే ఇస్తానని చెబుతున్నాడు. అంతేగాక తాను లైసెన్స్ కలిగిన నర్సరీ యజమానిని, ఎవరికి చెప్పుకున్నా తనకేమీ కాదని దబాయిస్తున్నాడు. గత్యంతరం లేక నర్సరీ యజమాని ఇస్తానన్న 6 వేల మొక్కలతోపాటు, అదే నర్సరీలో తనకు అవసరమైన మొక్కలను రైతు కోటేశ్వరారవు అధిక రేటుకు కొనుగోలు చేసి మిర్చి పంట సాగుచేశాడు. కానీ కొనుగోలు చేసిన మిర్చి మొక్కలు వారంరోజుల్లోపే పూర్తిగా నాశనమయ్యాయి. మళ్లీ నర్సరీ వద్దకు వెళ్లి ప్రశ్నించగా, నీకు చేతనైంది చేసుకోమంటూ దుర్భాషలాడాడు. లక్ష్మీ తిరుపతమ్మ నర్సరీని నమ్మి విత్తనాలు ఇచ్చిన తాను లక్ష రూపాయలు నష్టపోయినట్లు బాధిత రైతు వాపోయాడు. నర్సరీ యజమాని నిర్లక్ష్యం ప్రదర్శించాడని, మిర్చి మొక్కలకు అవసరమైన సస్యరక్షణ ఏమాత్రం చేపట్టలేదని, అందువల్లే నష్టం జరిగిందని తెలిపాడు. ఉన్నతాధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరాడు. ఈవిషయమై హార్టీకల్చర్ అధికారులను బాధిత రైతు ఆశ్రయించగా, తాము నర్సరీ యాజమాన్య కమిటీతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పారు.

నర్సరీలో అంతా మోసం

నర్సరీలో అంతా మోసమేనని, ఒక్కో ట్రేలో 98 మొక్కలు మాత్రమే పడతాయని, అందులో 20 మొక్కలు చచ్చిపోతాయని బాధిత రైతు చెబుతున్నాడు. అలాగే విత్తనాల కొనుగోలు సమయంలో షాపు యజమానులు ఇచ్చే 100 విత్తనాల్లో 90 మాత్రమే మొలుస్తాయని, మిగతా పది విత్తనాలకు గ్యారంటీ ఉండదని అంటున్నాడు. 100 విత్తనాలు కొనుగోలు చేసి నర్సరీ యజమానికి పెంపకానికి ఇస్తే, తిరిగి వచ్చేది 70 మొక్కలు మాత్రమేనని కోటేశ్వరావు తెలిపాడు. ఈ విషయమై తిరువూరు హార్టీకల్చర్ డిఇఒ నాగమణిమ్మను ప్రజాశక్తి వివరణ కోరగా, నర్సరీ యజమానులు ఎవరైనా రైతులకు నష్టం చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పాడైన మిర్చి మొక్కలు, అంతర్‌చిత్రంలో బాధిత రైతు కోటేశ్వరరావు

చింతన్ షివిర్‌కు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ, ఇబ్రహీంటపన్నం : అభిలషణీయ బ్లాక్ పథకం (ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం) చింతన్ షివిర్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ఉన్నతాధికారులకు వివరించారు. ఈ నెల 30వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని ప్రగతి మైదాన్ నుండి దేశవ్యాప్తంగా అభిలషణీయ బ్లాక్ పథకం (ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం)లో ఎంపిక చేసిన ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాలలో కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించనున్న దష్ట్యా చేపట్టవలసిన ఏర్పాట్లపై శుక్రవారం కేంద్ర ప్లానింగ్, పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రటరీలు, నీతి ఆయోగ్ సీఈవో ఢిల్లీ నుండి వర్చువల్ సమావేశం నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ అక్టోబర్ 3 నుండి 9వ తేదీ వరకు నిర్వహించే పలు కార్యక్రమాలకు అధికారులను సమయాత్తం చేశామన్నారు. ఈ కాన్ఫరెన్స్లో సిపివో వై. శ్రీలత, ఎంపిడివోలు బివి. రామకష్ణనాయక్, ఎస్వి ప్రసాద్ పాల్గొన్నారు.

ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

ఈ కార్యక్రమ ఏర్పాట్లపై ఇబ్రహీంపట్నం ఎంపిడివో కార్యాలయంలో మండల స్థాయి పంచాయితీ రాజ్, ఆర్ డబ్ల్యు ఎస్, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ డిల్లీరావు సమీక్షించారు. అక్టోబర్ 3న సంపూర్ణ స్వస్థ – ఏక్ సంకల్ప్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రాల వద్ద ఇమ్యూనైజేషన్ డ్రైవ్, నిర్భయ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ, 4న అంగన్ వాడీ కేంద్రాలలో పోషణ్ మేళా, 5న గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, స్వచ్ఛత కార్యక్రమాలు, 6న పంచాయతీ భవనంలో వర్క్‌షాపులు, సెమినార్లు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ ప్రదర్శనలు, వ్యవసాయ పర్యటనలు ఫార్మ్– టు టేబుల్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు, 7న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో డిజిటల్ అక్షరాస్యతపై వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 8న ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకంపై అవగాహన, ఆర్థిక అక్షరాస్యత, ఈ కామర్స్ కార్యక్రమాలు, 9న వ్యవసాయ ఉత్పత్తులపై ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ఆయా రంగాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారిని సత్కరించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఎంపిడివోలు బివి. రామకష్ణనాయక్, పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

తిరువూరులో ఆయుష్మాన్‌భవ వైద్యసేవలు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి శుక్రవారం ఆయుష్మాన్‌భవ పథకం కింద ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు ఆసుపత్రి అభివద్ధి కమిటీ వైస్ చైర్మన్ రేగళ్ల మోహన్ రెడ్డి, సూపరిండెంట్ ఎం.గార్గేయ అన్నారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో ఈ పథకంపై రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ పథకంలో ప్రతి వారం ఇఎన్‌టి, గర్భకోశ వ్యాధి వైద్యనిపులు, జనరల్ వైద్యనిపుణులతో సంబంధిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు. ఆ రోజు వచ్చే రోగులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. అనంతరం సూపరింటెంట్ కార్యాలయంలో వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఇన్ పేషెంట్లకు టిఫిన్ పరిశుభ్రంగాను, నాణ్యతగా ఉండటం లేదని ఫిర్యాదు వచ్చినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి పరిశుభ్రమైన, రుచికరమైన టిఫిన్ పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్‌కు అయన విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు టెస్టుల పేరుతో బయటకు పంపే డాక్టర్లు ల్యాబ్ పేర్లు రాసి పంపిస్తున్నారని, ఈ పద్ధతిని మానుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైద్యులు భానుతేజ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున న మోహన్‌రెడ్డి

వంశీ హత్య కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి - గంపలగూడెం: ఊటుకూరు గ్రామానికి చెందిన జక్కుల వంశీ ఇటీవల గడ్డి మందు తాగి మృతి చెందిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లా సంతనూతలపాడులో మృతికి కారకులైన ముద్దాయిలను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ పి.రాంబాబు తెలిపారు. జక్కుల కనకారావు ఫిర్యాదు చేసిన ఈ కేసులో వంశీ అత్తమామలైన రవి, కోటేశ్వరి, భార్య అఖిలప్రియ, అఖిల ప్రియ ప్రేమికుడైన శ్రీకాంత్లను అరెస్టు చేసి నూజివీడు జైలుకు పంపినట్లు వివరించారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ ఆదిలక్ష్మి

48వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ అభివద్ధిలో భాగంగా వాగు సెంటర్ తమ్మిన పోతరాజు విగ్రహం సందులో రూ.4 లక్షల కార్పొరేషన్ నిధులతో రోడ్డు, ర్యాంపు నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డివిజన్‌లో అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్లు, మెట్లు తదితరాల నిర్మాణానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ అత్తులూరి పెద్దబాబు, డివిజన్ ప్రెసిడెంట్ పిళ్లా సూరిబాబు (జగ్గు), కన్వీనర్ తోత్తడి వరలక్ష్మి, విజయవాడ వెస్ట్ సోషల్ మీడియా కో- కన్వీనర్ దుక్క హరి, భాస్కర్, బాయన అమర్‌నాథ్, ఇంజినీరింగ్ సెక్షన్ సాయి, కాంట్రాక్టర్ బాలకష్ణ, స్థానిక మహిళలు ,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీనన్న దళం ఆధ్వర్యంలో 52వ డివిజన్‌లో జరిగిన వినాయక మహోత్సవ ముగింపు సందర్భంగా శుక్రవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన పంపిణీ కార్యక్రమాన్ని శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోతిన వరప్రకాష్ మాట్లాడుతు శీనన్న దళం సభ్యులు నక్క బాలాజీ పండు గుర్రం బ్రదర్స్ శ్రీ మహాగణపతి ఫ్రెండ్ సర్కిల్ వారికి, సురా బత్తుల రాంబాబు, రమేష్, అడ్డకర్ల ప్రసాదు, హరి అలాగే ఈ కార్యక్రమంలోని పాలుపంచుకు న్నటువంటి ఆర్గనైజర్స్ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి ఫ్రెండ్ సర్కిల్ ఆర్గనైజర్స్ నక్క బ్రదర్స్, గుర్రం బ్రదర్స్ అండ్ ఫ్రెండ్స్, కొరగంజి భాను, కొరగంజి భాస్కర్ పాల్గొన్నారు. **నందిగామ :** పట్టణంలోని గాంధీ సెంటర్లో గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ సెంటర్ నుంచి మెయిన్ బజార్ వరకు పదివేల మందికి భారీ అన్న సమారాధన నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా నందిగామ పట్టణంలో ఎక్కడ రాజీ పడకుండా భారీగా గణేష్ ఉత్సవాలను గాంధీ సెంటర్ కమిటీ నిర్వహిస్తుంది. ఈనెల 25 సోమవారం సాయంత్రం లడ్డు పాట, భారీ ఏర్పాట్లతో నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు కుంచం లక్ష్మీనారాయణ, కొప్పాకుల (ఏ వన్) శ్రీనివాస రావు, సరికొండ రాజు, సముద్రాల సైదా, అనుమోలు శ్రీను తదితర సభ్యులు తెలిపారు. నందిగామ డి వి ఆర్ కాలనీ 18వ వార్డు, 12వ వార్డు విజయటాకీస్ సెంటర్ వద్ద భారీ అన్నదానం చేశారు. సిపిఎం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఊరేగింపు

ప్రజాశక్తి - మైలవరం : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో గణనాథుడిని ఐదవ రోజైన శుక్రవారం ట్రాక్టర్ పై ఊరేగించారు. మైలవరంలోని చిన్న చెరువువాసులు మైలవరం పురవీధుల్లో ట్రాక్టర్‌పై గన్నాదుని ఊరేగించారు. అనంతరం జి కొండూరు మండలం కుంటముక్కల చెరువులో నిమజ్జనంచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని చిలుకలవారిగూడెం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోఅన్నదానం నిర్వహించి గణేష్ ను ఊరేగించారు. కీర్తి రాయన గూడెం గ్రామంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ పాల్గొన్నారు.

రహదారిపైనే వర్షంనీరు

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని సంద్రగూడెం గ్రామం మసీదు సెంటర్ వద్ద జాతీయ రహదారిపై వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉండ టంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విజయవాడ భద్రాచలం జాతీయ రహదారి అయిన ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో చంద్రగూడెం మసీదు వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో రహదారిపైనే వర్షపునీరు రోజుల తరబడి నిల్వ ఉండడంతో మురుగు ఏర్పడుతుంది. దీంతో దోమలు వద్ధి చెందటం, మురుగు దుర్వాసన రావడం చుట్టుపక్కల నివాస ప్రాంతాల వారు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నామని వాపోతున్నారు. నీరు నిల్వ ఉండటంతో రహదారి కూడా గతుకులమయంగా మారుతుందని పలువురు అంటున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

మాట్లాడుతున్న సాంబిరెడ్డి

పెట్ల పార్వతి 16వ వర్ధంతి

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పట్టణంలోని నాగార్జున జూనియర్ కళాశాలలో పెట్ల పార్వతి 16వ వర్ధంతి సందర్భంగా నాగార్జున జూనియర్ కాలేజ్‌లో సభా సెమినార్లు నిర్వహించారు. ఈ సభకు కొండపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ అధ్యక్షత వహించారు. దేవినేని జోనికుమారి మాట్లాడుతూ విద్యార్థులకు సేవా సంస్థలకు సేవలందిస్తూ ప్రోత్సహించటం పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. వెనిగళ్ళ అమ్మాజీ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక లాంటి సైన్స్ ప్రచార సంస్థల నిర్మాణంలోనూ శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడంలోనూ సెమినార్లు ఏర్పాటు చేయడంలోనూ పెట్ల పార్వతీ మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తున్నాయన్నారు. ఎంఇఒ చెరుకూరి పుష్పలత మాట్లాడుతూ పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు చేస్తున్న సేవలు వలన విద్యార్థులు అభివద్ధికి తోడ్పడుతుందన్నారు శాతవాహన రిటైర్డ్ ప్రిన్సిపాల్ సాంబిరెడ్డి మాట్లాడుతూ చంద్రయాన్ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు అనే అంశంపై మాట్లాడారు. మన శాస్త్రవేత్తల పరిశోధన కషి వల్ల చంద్రయాన్ ప్రయోగం విజయవంతమైందన్నారు. పాఠశాల కళాశాల స్థాయి మీద తరగతుల్లో (2022-23సం) ప్రథమ ద్వితీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు, సేవా సంస్థలకు ఆర్థిక సాయం పుస్తకాలు అతిథులు అందజేశారు. అతిథులకు మెమొంటోలు అందజేయడం జరిగింది. పెట్ల పార్వతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను పెట్ల కామేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో జెవివి కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్ నాగరాజు జెవివి కొండపల్లి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ కే సర్దార్ సాహెబ్ శ్రీనివాస్ నాగార్జున జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇన్చార్జి పి రవి ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుర్గమ్మ అలంకారం మార్పుపై ఆక్షేపణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా ఉత్సవాలలో అమ్మవారి స్వర్ణ కవచ అలంకారం తీసేసి మహా చండి అలంకారాన్ని ఏ ఆచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఏర్పాటు చేశారో సమాధానం చెప్పాలని జనసేన విజయ వాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ దుర్గగుడి అధికా రులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ అమ్మవారి అలంకారం మార్పు ఆచారమా? అపచారమా? అనేది భక్తుల ప్రశ్నగా వినవస్తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయాన్ని మార్పు ఎందుకు చేశారు? ఎవరికోసం చేశారు? ఎవరి అనుమతితో చేశారు? అనే ప్రశ్నలకు ఆలయ ఈవో, ఎండోమెంట్ అధికారులు, పాలకమండలి చైర్మన్ భక్తులకు సమాధానం చెప్పాల్సి వుందన్నారు.

కొనసాగుతున్న ర్యాలీలు, దీక్షలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : జగన్ అరాచక పాలన అంతం కావాలని మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఓటు అనే ఆయుధంతో తమ సత్తా చూపి జగన్ను సాగనంపుతామంటూ నినాదాలు చేశారు. బాబు వెన్నంటి తామున్నామని టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల టిడిపి నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు

తిరువూరు : చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో నియోజవర్గ తిరువూరు కార్యాలయంలో గురువారం మహిళలు చేపట్టిన రిలే నిరాహార దీక్షను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు ప్రారంభించారు.

విజయవాడ అర్బన్ : ప్రజాస్వామ్యం అంటే వైసిపి ప్రభుత్వానికి ఆ పార్టీ నాయకులకు లెక్కలేదని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామమోహన్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని టీడీపీ జిల్లా కార్యాలయం ఆవరణలో నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం రిలే నిరాహార దీక్ష జరిగింది. దీక్ష ప్రారంభానికి ముందు నాయకులు కార్యకర్తలు నల్ల బెలూన్లు ఎగురవేశారు. ఈ సందర్భంగా గద్దె అనూరాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : టిడిపి పశ్చిమ నాయకులు ఎం.ఎస్. బేగ్ సారథ్యంలో పశ్చిమ మైనారిటీ అధ్యక్షులు హబీబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో రిలే నిరాహారదీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బేగ్ మాట్లాడారు. దీక్ష బయట ఏర్పాటు చేయబడిన నేను సైతం బాబు కోసం అనే సంతకాల సేకరణలో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసారు. **జగ్గయ్యపేట:** నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు, అరెస్టులను నిరసిస్తూ పట్టణంలో గత 14 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి కోటారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో గండ్రాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శిబిరంలో కూర్చున్నారు.



వన్‌టౌన్‌లో...

తిరువూరులో...

వీరికి విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, శ్రీరామ్ సాయి ప్రసాద్, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

తూర్పు నియోజకవర్గంలో నల్లబెలూన్లతో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

రక్తహీనత లేని సమాజాన్ని నిర్మిద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రక్తహీనత లేని సమాజ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో భాగంగా మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వర్క్‌షాప్ నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ గీతాబాయి మాట్లాడుతూ ఇటీవల తమ శాఖ నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం కృష్ణాజిల్లాలో 650 మంది రక్తహీనత లోపంతో ఉన్నారని, వారిలో 132 మందికి ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం అందజేసి ఆ లోపాన్నీ సవరించినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల హిమోగ్లోబిన్ శాతాన్ని గుర్తించి అవసరమైన పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాలింతలు, చిన్నపిల్లలు బరువు తక్కువ ఉండటం, చురుకుదనం, ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా వారికి సరైన పోషకాహారాన్ని అందించాలన్నారు. 18 సంవత్సరాల లోపు జరిగే బాల్య వివాహాలను నివారించాలన్నారు. పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహారం, రక్తహీనతను తగ్గించే తదితర అంశాలపై సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు విస్తృతంగా పర్యవేక్షించాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్‌కు రక్తహీనతతో బాధపడే బాలికలు, మహిళల వివరాలు అందజేసి వైద్య సంరక్షణలో వారు ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో రక్తహీనతపై కళాజాతాలు, లఘు నాటికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, డివైఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ గీతాబాయి

చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు గ్రామానికి చెందిన దావు రాజ్యలక్ష్మి అనారోగ్య పరిస్థితి కారణంగా సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును శుక్రవారం జోగి రాజీవ్ శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోరుతూ వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్‌సి వర్గీకరణ చట్టబద్ధత బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌పి కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొల్లూరి బసవ, మట్ట జై ప్రకాష్, జునపూడి గణేష్ పాల్గొన్నారు.

పమిడిముక్కల: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని మాదిగ దండోరా పోరాట సమితి వేల్పుల మధు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మండలంలోని మంటాడ, తాడంకి, శ్రీరంగాపురం, కష్ణాపురం, గ్రామాల్లో నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన జయరాజు, దొండపాటి డేవిడ్, రాకేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షపై సమీక్ష

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలం తరిగొప్పుల గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ జిఎస్‌వి శేషగిరిరావు అధ్యక్షతన శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 30వ తేదీ నుండి నిర్వహించబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సేవలపై ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ పంచాయతీ కార్యదర్శి కె.పిచ్చియ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జాతీయస్థాయి డ్రాయింగ్, పాటలు, సంగీత, వాయిద్యాల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు, నంది అవార్డు గ్రహీత మహమ్మద్ ఖాజావలి విచ్చేసి, ఎస్.ఆర్.జి.ఈ.సి. రజతోత్సవ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమైనట్లు ప్రకటించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు రెండు దశలలో నిర్వహించనున్నామనీ, మొదటి దశలో చిత్ర లేఖనం, పాటలు, సంగీత వాయిద్యాల ప్రదర్శనలు నిర్వహించినట్లు కో ఆర్డినేటర్ డాక్టర్ జి.ఎస్.భాస్కరరావు తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలకు జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, అసోసియేట్ ప్రొఫెసర్ డి.సురేంద్రబాబు, కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఎస్.భాస్కరరావు పాల్గొన్నారు.

'ఆళ్ల' దంపతులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: అమెరికాలో నీటిపారుదుల ప్రాజెక్టులు, వ్యవసాయ క్షేత్రాల పర్యటన ముగించుకొని శుక్రవారం ఢిల్లీ నుండి విజయవాడ ఎయిర్ పోర్టుకు వచ్చిన టిడిపి సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు దంపతులను రంగన్నగూడెం గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి, ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ తదితరులు దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌలూరి రాజ చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్, కసుకుర్తి కృష్ణకిషోర్, ఆలపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ఆళ్ల దంపతులకు స్వాగతం పలుకుతున్న నాయకులు

దాతల సహకారం మరువలేనిది : కిషోర్

ప్రజాశక్తి-పెదపారుపూడి

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కిషోర్ అన్నారు. వెంట్రప్రగడ గ్రామానికి చెందిన ఎన్నారై వెలగపూడి చంద్రశేఖరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు హరికిషోర్ రూ. 50 వేలు స్కూలు పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలను శుక్రవారం గ్రామానికి చెందిన చలసాని రమేష్‌చౌదరి ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు. డిపాజిట్‌పై వచ్చే వడ్డీని మెరిట్ విద్యార్థుల కోసం ఖర్చు చేయనున్నట్లు కిషోర్ తెలిపారు.

మామూళ్ల మత్తులో రైతుబజార్ సూపర్‌వైజర్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం రైతు బజార్లో సూపర్వైజర్ దే రాజ్యం.. అతను చెప్పిందే శాసనం.. అతని మాట వినకుంటే షాపు ఖాళీ చేయాల్సిందే.. సొమ్ము కొడితేనే ఆయనగారి మన్ననలు లభిస్తాయి. ఈయనే ఇన్చార్జి కావడంతో అధికారిలా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయిస్తున్నాడని.. రైతు బజార్ లోని కొంతమంది వ్యాపారులు విమర్శిస్తున్నారు. ప్రతీ వారం మామూళ్లు కట్టాల్సి వస్తుందని కొంతమంది ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్లో నాసిరకం కూరగాయలు అమ్ముతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదనే విమర్శ ఉంది. రైతు బజార్లో మొత్తం 63 షాపులు ఉన్నాయి. వాటిలో కొన్ని రైతులకు ఇవ్వగా మరికొన్ని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. షాపులను అద్దెకు పెట్టుకుని కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. నాసిరకం కూరగాయలను తీసుకొొచ్చి విక్రయించడం ద్వారా జనాన్ని మోసం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లారని తెలిసింది. రైతు బజార్లో వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలు, వస్తువులు అందించాలని సదుద్దేశంతో మార్కెటింగ్ కమిటీ రైతు బజార్ లోని ఏర్పాటు చేసింది. కొంతమంది వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల వల్ల ఈ లక్ష్యానికి విఘాతం కలుగుతుంది. నాసిరకం కూరగాయలు అమ్మినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శ ఉంది. ఇందులో పనిచేస్తున్న సూపర్వైజర్ షాపుల నిర్వాహకుల దగ్గర నుంచి పలు రకాలుగా డబ్బులు వసూలు చేసి జేబులు నింపుకుంటున్నాడని చెప్తున్నారు.

నాసిరకం బంగాళదుంపలు

చిత్తడిగా మారిన బస్టాండ్

కొద్దిపాటి వర్షానికే బస్టాండ్ బురదమయం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌లోని ఆర్టీసీ బస్టాండ్ కొద్దిపాటి వర్షానికి బురద కయ్యలా మారుతోంది. ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికి బస్టాండ్ ఆవరణలో నీరు నిలిచి, బురద కయ్యను తలపిస్తోంది.బస్టాప్ లోని బురద రహదారి పైకి రావడంతో రోడ్డు పూర్తిగా అద్వానంగా ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాహనాదారులు పాదాచార్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బురద వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని బస్టాండ్ లోని బురద రహదారి పైకి రావడం వల్ల గత రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడికి వాహనం బురదలో జారీ గాయాలయ్యాలని అక్కడ ఉన్న సైనికులు తెలిపారు.బస్టాండ్ లో నిల్వ ఉన్న నీటిని బయటికి పంపించేందుకు ఎలాంటి మార్గాలు లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటుంది.బస్టాండ్ కు వెళ్లే ప్రధాన మార్గంలో పూర్తిగా బురద నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు విద్యార్థులు చేసేదేమీ లేక ఆ బురదలోనే దిగి వెళ్తున్నారు.అధికారులు మాత్రం పటీపట్నట్లుగా వ్యవహరిస్తున్నారు.బస్టాండ్ గుంతల్లో మీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, చదువులకు కాలేజీకి వెళ్లే విద్యార్థులు నీటిలో నడవాల్సిందే. బస్సులు బయటకు వస్తున్న క్రమంలో టైర్లకు అంటిన బురద ప్రధాన రహదారిపైకి రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ నిర్వహణకు సంబంధించిన అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో బస్టాండ్లో నిలిచిన బురదను తొలగించేందుకు ఎవరు చొరవ చూపడం లేదు. దీంతో ప్రధాన రహదారిపై వెళుతున్న ద్విచక్ర వాహనదారులు, ఆర్టీసీ బస్టాండ్ లో నుండి బయటకు వచ్చేందుకు ప్రయాణికులు బయటికి వచ్చే క్రమంలో దారిలో బురద ఉండడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నేతలు కోరుతున్నారు.

సిఐకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల వన్‌టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కె. ఇంద్ర శ్రీనివాసరావును జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పుష్పగుచ్ఛం అందజేశారు. శుక్రవారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో జనసేన నాయకుడు తన అనుచరులతో 1టౌన్ సిఐ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ 1టౌన్ పరిధిలో ఉన్న పేదలకు సత్వరం న్యాయం అందించేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనే అయప్ప, తదితరులు పాల్గొన్నారు.

రేపు జీ ఛానల్‌లో వినోద కార్యక్రమం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రేక్షకులకు విజ్ఞానం, వినోదాన్ని అందించే జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 24న ప్రసారమయ్యే అన్నీ మంచి శకునములే సినిమా ప్రసారం చేస్తున్నామని అలాగే ప్రత్యేక వినోద కార్యక్రమం కూడా ఉంటుందని ఛానల్ ప్రతినిధి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గణపతి నవరాత్రులు సందర్భంగా ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటలకు ప్రత్యేక వినోద కార్యక్రమం ఉంటుందని ఈకార్యక్రమానికి దర్శకులు అనిల్ రావిపూడి, సంగీత దర్శకులు ఎస్. ఎస్. థమన్ హాజరుకానున్నారని ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని తెలిపారు. సరదా ఆటలు, పాటలతో సాగే పటమటి సంధ్యారాగం - గణేష్ సంబరం పేరుతో వినోద కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ చూసి ఆస్వాదించాలని కోరారు.

నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రతి విద్యార్థి తన బలాబలాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని, సమీక్ష చేసుకుంటేనే నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని ఇఎండిపి జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం.రాంప్రదీప్ తెలిపారు. తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తాము ఉపాధి పొందుతూ, ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే నైపుణ్యా లను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు నివాళి

పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని ముచ్చింతాల ఆర్‌బికెలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివాపురం గ్రామానికి చెందిన దైద శ్రీనివాసరావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపిపి మార్కపూడి గాంధీ, జడ్‌పిటిసి సభ్యురాలు వూట్ల నాగమణి, మండల పార్టీ అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్ధనరావు నివాళులర్పించారు.

స్కూల్ గేమ్స్‌కు ఎంపికలు

ప్రజాశక్తి - తిరువూరు : జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు తిరువూరు శ్రీనిధి విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అర్.వెంకటనారాయణ తెలిపారు. నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయి పోటీల కు ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయనతో పాటు కరస్పాండెంట్ ఎం కిషోర్, ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలలో అభినందించారు.

సామాజిక బాధ్యతే నిజమైన దేశభక్తి

ప్రజాశక్తి - తిరువూరు : భారత రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను పొందడంతో పాటు, ప్రాథమిక విధులను సామాజిక బాధ్యతగా భావించి పాటించడమే నిజమైన దేశభక్తి అవుతుందని జనవిజ్ఞానవేదిక (జెవివి) జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.గంగాధర్ అన్నారు. తిరువూరులోని ఓజస్విని ట్యూషన్ సెంటర్‌లో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెవివి సీనియర్ నాయకులు ఎం.హరికష్ణ మాట్లాడుతూ గురజాడ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడరని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి విద్యార్థులు పూలువేసి నివాళులర్పించారు. జెవివి మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెవివి ప్రతినిధులు డి.సుదర్శన్, ఎన్.నాగేశ్వరరావు, ఎం.రాం ప్రదీప్, ట్యూషన్ నిర్వాహకులు టి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.51 కోట్లతో వినాయకుడి అలంకరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ వాసవీ మార్కెట్‌లో కోటి యాభై ఒక లక్ష రూపాయలతో శుక్రవారం సర్వాంగ సుంద రంగా అలంకరణ చేశారు. నందిగామ వాసవి మార్కె ట్‌లో గణనాథుని ఉత్సవం కమిటీ వారు అలంకరించారు. టిడిపి నందిగామ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి ఏటా విన్నూత్న రీతిలో వాసవి మార్కెట్‌లో గణ నాథుని ఉత్సవం కమిటీ అలంక రణలు చేస్తుం టారము గత ఏడాది కోటి రూపా యలతో అలం కరణ చేసాము ఈ సంవత్సరం భక్తుల సహకారంతో కోటి రూపాయలకు మించి మరో యాబై ఒక లక్ష రూపాయలతో అలంకరణ చేసామన్నారు. ఈ సోమవారం పదివేల మందికి అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఈనెల 30వ తారీకు గణనాథుని విజయవాడ కష్ణా నదిలో నిమజ్జనం చేస్తామని ఏచూరి రాము అన్నారు. ఈ అలంకరణ చూడటానికి భక్తులు విశేషంగా తరలి వస్తున్నారు.



నందిగామలో కోటి యాభై ఒక లక్ష రూపాయలతో వినాయకుడిని అలంకరించిన దృశ్యం

దళితుల సమస్యలు పరిష్కరించాలి

నందిగామలో మాట్లాడుతున్న కోట కళ్యాణ్

నందిగామ : పేదలకు భూ పంపిణీ నవరత్నాలలో చేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నందిగామ సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సమావేశంలో కోట కళ్యాణ్ మాట్లాడుతూ అసైన్డ్ భూములు అమ్ముకొనే హక్కు ఇవ్వరాదన్నారు. దళితుల రక్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో 54 వేల ఎకరాల భూములను భూమిలేని పేదలకు అసైన్మెంట్ చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం ఎవరికి హక్కు కల్పించారో ఆర్డినేషన్‌లో లేదన్నారు. భూ పంపిణీని ఒక విధానంగా ప్రకటించి నవరత్న పథకాల్లో ఒక పథకంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దళితుల సామాజిక సమస్య పరిష్కారం కోసం జిల్లాలో అన్ని పట్టణ, మండలాల్లో దళితుల సమస్య పరిష్కరించాలని దళిత రక్షణ యాత్ర ఈనెల17 నుండి ప్రారంభమైందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మైలారపు కుటుంబరావు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **చందర్లపాడు :** దళిత రక్షణ యాత్రలో భాగంగా చందర్లపాడు మండలంలో మునగాలపల్లి, ముప్పాళ్ళ, తుర్లపాడు, తోటరావులపాడు, చింతలపాడు, ఏటూరు, విబరింతలపాడు, పోపూరు, వెలది కొత్తపాలెం, పున్నవల్లి, కోడవటికల్లు, బొబ్బెళ్ళపాడు, చందర్లపాడు కొనయపాలెం గ్రామాల్లో బైక్‌యాత్ర నిర్వహించారు. యాత్రలో ప్రధానంగా దళితుల అసైన్డ్ భూములు, కళాకారులకు పింఛన్లు, పోరంబోకు భూములకు పట్టాలివ్వాలని దళిత ప్రజలు యాత్ర బృందానికి తెలియజేశారు. ఈ యాత్రలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కెవిపిఎస్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లవరపు కుటుంబరావు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల అజయ్, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** కార్మిక సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఈ నెల 25న విజయవాడలో జరిగే మహాధర్నకు తామంతా వెళ్తున్నట్లు నోటీసులు కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు చాపల పడుగు నాగరాజు, నరసరావు, వెంకటరమణ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

తిరువూరులో...

చందర్లపాడులో...

'పోషణ మా'పై కిషోర బాలికల ర్యాలీ

నందిగామలో...

నందిగామ : ఆడపిల్లలు రక్తహీనతతో బాధపడకుండా పౌష్టికాహారం తీసుకోవాలని నందిగామ సిడిపిఒ రేణుక పేర్కొన్నారు. నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నందిగామ నగర పంచాయతీలోని అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం కిషోర్ బాలికలకు పోషణపై మహా అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. నందిగామ సిడిపిఒ భాగ రేణుక ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు రక్తహీనత అయితే గురించి వివరించారు. అనంతరం కిషోర్ బాలికలతో పోషణపై మహా అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ కష్ణకుమారి, సూపర్వైజర్ కరుణ, సచివాలయం సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కిషోర బాలికలు రక్తహీనతకు గురి కాకుండా పౌష్టికాహారం అందజేయాలని కంచికచర్ల ఐసిడియస్ సూపర్వైజర్ షేక్ కరీమా సూచించారు. కంచికచర్ల ఐసిడియస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మోగులూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పౌష్టికాహారం పై కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** పోషకాహార మహోత్సవాల్లో భాగంగా చిల్లకళ్ళు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో కిషోర బాల బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ లక్ష్మి భార్గవి, సూపర్ వైజర్ ఉషా రాణిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సువర్చలా, నాగమణి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో

కంచికచర్లలో...

చైర్మన్‌గా వెలంపల్లి రాఘవ ప్రమాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కెనాల్ రోడ్డు అర్జున్‌వీధిలో ఉన్న శ్రీ విజయశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా వెలంపల్లి రాఘన నర సింహా రావు ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం దేవాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ధర్మకర్తలమండలి సభ్యులచే ఎన్టీఆర్ జిల్లా దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అనురాధ, దేవాలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పల్లపోతు మురళీకష్ణ (కొండపల్లి బుజ్జి) తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగినటువంటి ఈ దేవాలయానికి 40 ఏళ్లుగా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తండ్రైన వెలంపల్లి సూర్యనారాయణ సేవ చేశారన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న విజయేశ్వర దేవస్థానం నూతన పాలకమండలి కమిటీ సభ్యులు

మహిళతో మాట్లాడుతున్న విజయ భాస్కర్ రెడ్డి

జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని మద్దుల పర్వ గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ సర్వే కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సురక్ష సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ప్రజల అనారోగ్య సమస్యలను గుర్తించి దానికి తగు వైద్య సేవలను అందించాలన్నారు. 15 రోజుల పాటు సర్వే చేసి వివరాలను ఓ ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తారన్నారు. అనంతరం ఈ నెల 30 నుంచి నిర్వహించనున్న మెడికల్ క్యాంపుల్లో వైద్యచికిత్సలు చేసి మందులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోలగాని తిరుపతి రావు, ఎంపిడిఒ బి.విష్ణు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, సచివాలయ సిబ్బంది, ఎఎన్‌ఎం, ఆశ వర్కర్లు వాలంటీర్స్ పాల్గొన్నారు.

మృతిచెందిన వినోద్

ఉరేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ఎస్‌ఎస్‌పి కాలనీలో నివాసం ఉంటున్న చిట్టిప్రోలు వినోద్ (52) పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. తాగుడుకు అలవాటు పడి ఇంట్లో ఎవరు లేని సమ యంలో గురువారం సాయంత్రం మద్యం మత్తులో ఉరేసుకొని మృతి చెందాడు. మృతు నికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మతుని తల్లి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగ్గయ్య పేట ఎస్సై బీవీరామారావు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

ఐటిఐ నాల్గో విడత

కౌన్సెలింగ్‌లో 42 సీట్లు భర్తీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఐటిఐ కళాశాలల్లో నాల్గో విడుత అడ్మిషన్లలో భాగంగా శుక్రవారం జరిగిన కౌన్సెలింగ్‌లో 42 మందికి సీట్లను కేటాయించినట్లు నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని వివిధ కళాశాలల్లోని సీట్ల భర్తీకి 66 ధరఖాస్తులు రాగా, 52 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. వీటిలో వివిధ ట్రేడ్‌లకు సంబంధంచి 42 మందికి సీట్లను కేటాయించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : నేడు పాయకాపురం సబ్ స్టేషన్ ఏరియాలో 11 కెవి పాయికాపురం ఫీడర్‌లో లైన్ల మరమ్మత్తుల భాగంగా ప్రకాష్ నగర్, లక్ష్మీ నగర్, ఎల్‌బి ఎస్‌నగర్, సుందరయ్య నగర్, ఆంధ్ర బ్యాంక్ మెయిన్ రోడ్డు, గల ప్రాంతాల్లో ఈ నెల 23వ తేదీన ఉదయం ఎనిమిది గంటల నుండి 10 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

జిపిఎస్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసన

నిరసన చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సిపిఎస్ ఉద్యోగులకు నష్టం చేసే అత్యంత దుర్మార్గమైన జిపిఎస్‌కు ఉద్యోగులు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు స్పష్టం చేశారు. జిపిఎస్‌కు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా కలక్టర్ కార్యాలయంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసీల్దార్ కార్యాలయాలలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జ్ లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ జిపిఎస్ బిల్లుకి ఎవరైతే ఉద్యోగ సంఘ నాయకులు ఆమోదం తెలిపారో వారికి పాత పెన్షన్ తీసివేసి వారికి ఆమోద్యయోగ్యమైన జి పి ఎస్ పథకాన్ని వారికి పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాజస్థాన్, ఛత్తీష్ గఢ్ ,ఝార?ండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, సిక్కిం,రాష్ట్రాలలో పాతపెన్షన్ పునరుద్ధరణ చేశారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం మీన మేషలు లెక్కిస్తూ జిపిఎస్ పేరుతో మరో మోస పూరిత విధానం తీసుకొస్తుందని మండి పడ్డారు. కాలికి ముళ్ళు గుచ్చుకుంటే అది తీయమంటే ముళ్ళు తీసి గునపం గుచ్చినట్లు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తాను అని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మాట తప్పడం సబబు కాదన్నారు.ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ఎ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పెపేటి.సత్యనారాయణ, కలక్టరేట్ అధ్యక్షులు పామర్తి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ రిజ్వాన్, సుభాష్, గౌతమ్, కృష్ణమూర్తి, రాధ, పలువురు సీపీ ఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం డిపోలో డయల్ యువర్ డి.యం కార్యక్రమాన్ని ఈనెల 23వ తేదీ ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహి స్తున్నట్లు డియం శివాజీ తెలిపారు. గన్నవరం డిపో బస్సులకు సంబంధించి ప్రయాణికులు వారి సలహాలు, సూచనలు, సమస్యలు పైసమయంలో 8790996090 నెంబరుకు ఫోన్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో కుటుంబరాజు, కిషోర్.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని పెంపొం దించ వచ్చని సోమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సీహెచ్ వీవీ కుటుంబ రాజు అన్నారు. వినాయకచవితి నవరాత్రులు పురస్కరిం చుకుని ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం స్కూల్లో విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారుతో పా వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు శు క్రవారం బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి కుటుంబరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహు మతులు, గుర్తింపు పత్రాలు అందజేశారు. విద్యతోపాటు విద్యార్థులకు ఉపయోగపడే పలు అంశాల్లో తర్ఫీదునిస్తున్నామని స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు తెలిపారు. లయన్స్ క్లబ్ ట్రెజరర్ వూరకిషోర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

సమాజాభివృద్ధిలో రోటరీ క్లబ్ పాత్ర ఎనలేనిది

ప్రజాశక్తి-గన్నవరం : సమాజాభివృద్ధిలో రోటరీక్లబ్ పాత్ర ఎనలేనిదని వికెఆర్ కళాశాల మాజీ కరస్పాండెంట్ చింతపల్లి సీతారామయ్య అన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ గన్నవరం ఆధ్వర్యంలో దావాజీగూడెంలోని రెండు ఎస్సీ, రెండు బీసీ బాలికల వసతి గృహాల్లోని 150 మంది విద్యార్థినులకు చాపలను అందజేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వటం అభినందనీయమన్నారు. పేద విద్యార్థుల చదువుకు ప్రోత్సాహంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్న రోటరీ క్లబ్ అందరికీ ఆదర్శనీయమన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకారాదన్నారు. చదువులో రాణించే వారికి ప్రోత్సాహకాలు వెతుక్కుంటూ వస్తా యన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వసతి గహాల్లో

చాపలను అందిస్తున్న దృశ్యం

చదివే విద్యార్థులకు చాపలు అందజేయటం గొప్ప విషయ మన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్, కార్యదర్శి నర్రా సీతారామారావు, సభ్యులు గన్నే వెంకట్రావు, టీఎస్ఆర్కె ప్రసాద్, బొప్పన సత్యనా రాయణ, రవిబాబు బ్రహ్మం, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు మేలు : ఎంపిపి

మాట్లాడుతున్న డాక్టర్ మంజూష

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ యరగొర్ల నగేష్ అన్నారు. శు క్రవారం బాపులపాడు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.జి మంజూష ఆధ్వర్యంలో మండలం ఎండిఓ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పనిచేస్తు న్నారని కావున జగనన్న సురక్ష అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. డాక్టర్ ఎం.జి మంజూష మాట్లా డుతూ సచివాలయం 2,3 వాలంటీర్స్, మెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజ ఆరోగ్య స్థితిని తెలుసుకుని ప్రతి ఇంట్లో చిన్న పిల్లల నుండి పెద్దవారూ వరకు ఎవరెవరికి వ్యాధులు ఉన్నాయో ఈ సర్వే ద్వారా తెలుసుకుంటారన్నారు.. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొమరవెల్లి గంగా భవాని, బాపులపాడు సర్పంచ్ ఎస్ కమలాబాయ్ కిరణ్, ఎండిఓ కె జోగేశ్వరరావు,డాక్టర్ నారాయ్య,బాపులపాడు మెడికల్ సిబ్బంది, సచివాలయం, వాలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు అందని రేషన్ బియ్యం

- బియ్యం ఇవ్వకుండా వేలిముద్రలు వేయించుకున్న ఎండియు ఆపరేటర్లు

ప్రజాశక్తి-ఘంటసాల

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎండి యు ద్వారా ప్రతీ నెల 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. కానీ కొందరు రేషన్ డీలర్లు, ఎండియు ఆపరేటర్ల అధిక తెలివి తేటల కారణంగా లబ్ధిదారులకు అందవలసిన రేషన్ బియ్యం పక్కదోవ పడుతున్నాయి. మండలంలో కొన్ని చోట్ల రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయకపోయినా రెవెన్యూ అధికా రులు పట్టించుకోకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ప్రజలు వాపోతున్నారు. మండలం లోని చిట్టూరు శివారు జోడుగూడెం 7వ వార్డులో రేషన్ బియ్యం ఇవ్వకుండా వేలిముద్రలు తీసుకున్న వైనం వెలుగులోకి వచ్చింది. ప్రతీ నెల 20వ తేదీలోపు బియ్యం పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మండల పరిధిలోని చిట్టూరు జోడుగూడెంలోని 7వ వార్డులో 50 మందికి బియ్యం పంపిణీ చేయలేకపోవటం గమనార్హం. ఈ 50 మంది లబ్ధిదారుల వద్ద ఎండియూ ఆపరేటర్ వేలిముద్రలు తీసుకుని రెండు రోజుల్లో మీకు బియ్యం ఇస్తాము స్టాక్ లేదని చెప్పి ఇప్పటి వరకు బియ్యం ఇవ్వలేదని ఆ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించాల్సిన అధికా రులు దీనిపై దృష్టి పెట్టకపోవటంతో ఇలాంటి సంఘట నలు జరుగుతున్నాయని పలువురు బహిరంగంగా వాపోతున్నారు. స్టాక్ తగ్గిందని రెండు రోజుల్లో బియ్యం అందిస్తామని వేలిముద్రలు తీసుకుని చేతులు దులుపు కోవటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు మాకు ఇవ్వవలసిన స్టాక్ ఏమైందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారిని వివరణ కోరగా, ఇప్పటి వరకు తన దృష్టికి రాలేదని, ఈ రోజే కొందరు చెప్పారని, స్టాక్ లేకపోవటంతో లబ్ధిదారులే రెండు రోజులు ఆగి తీసుకుంటామని చెప్పారని ఆయనే చెప్పటం కొసమెరుపు. వేలిముద్రలు తీసుకుని మూడు రోజులవుతున్నా నేటికీ బియ్యం పంపిణీ చేయక పోవటంతో వృద్ధులు, లబ్ధిదారులు బియ్యం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. సక్రమంగా ప్రతీ నెల పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని వేలిముద్రలు తీసుకుని కూడా ఇవ్వ కుండా ఇలా ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు భావ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాలో 2 అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు, 4 మినీ అంగన్‌వాడి కార్యకర్త పోస్టులు, 38 అంగన్ వాడి సహాయకురాలు పోస్టులు రోస్టర్ అనుసరించి భర్తీచేయుటకు, దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎస్.సువర్ణ తెలిపారు. అవనిగడ్డ మచిలీ పట్నం , బంటుమిల్లి, పామర్రు, గుడివాడ . కంకిపాడు, మొవ్వ, గన్నవరం ప్రాజెక్టులలో ఖాళీలను భర్తీ చేయనున్నామన్నారు. కాబట్టి అర్హత గల అభ్యర్థులు సిడిపిఓ ఆఫీసులను సంప్రదించి అక్టోబర్ 05లోపు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరారు. అంగన్ వాడి కార్యకర్త, మినీ అంగన్ వాడి కార్యకర్త మరియు అంగన్ వాడి సహాయకురాలు పోస్టులకు గాను అభ్యర్థులు 21 సంవత్సరములు నుండి 35 సంవత్సరముల లోపు వయస్సు కలవారై, 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, వివాహిత అయి ఉండవలెనన్నారు.. మిగతా వివరాలకు సంబందిత ఐసిడిఎస్. కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

నిత్యావసరాల పంపిణీకి సీల్డు టెండర్లు ఆహ్వానం : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతిగృహములకు 2023-24 విద్యా సంవత్సరమునకు అవసరమైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేయుటకుగాను, జి.ఎస్.టి. రిజిస్ట్రేషన్ కలిగియున్న పంపిణీదారులు నుండి సీల్డు టెండర్లు కోరుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. టెండరు షెడ్యూలు ఒక్కొంటికి రూ.1000 షెడ్యూలు ఫారము నిమిత్తము జిల్లా ఎస్ సి సంక్షేమ మరియు సాధికారత అధికారి వారి కార్యాలయం సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణాజిల్లా వారి పేరు మీద మచిలీపట్నం నందు చెల్లునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపములో జిల్లా ఎస్ సి సంక్షేమ మరియు సాధికారత అధికారి సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారికి సమర్పించి వారి కార్యాలయపు వేళలందు అందజేయాలన్నారు. ఈ నెల 22వ తేదీ నుండి 30.09.2023 సాయంత్రం 5:00 గంటల వరకు పూరించిన సీల్డు టెండర్లు స్వీకరిస్తామన్నారు. స్వీకరించిన సీల్డు టెండర్లు అక్టోబర్.03 మధ్యాహ్నం 01.00 గంటలకు జిల్లా జాయింట్ కలక్టర్ వారి కార్యలయము, మచిలీపట్నం నందు తెరుస్తామన్నారు. ఏ కారణము తెలుపకుండా టెండర్లు రద్దు చేయుటకు మరియు వాయిదా వేయుటకు జిల్లా జాయింట్ కలక్టర్ వారికి అధికారము కలదన్నారు. సీల్డు టెండరుతో పాటుగా "లక్ష" రూపాయలు వరకు ధరావత్తు సొమ్ము నిమిత్తం డ్రాఫ్టు రూపములో చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇతర పూర్తి వివరములు జిల్లా ఎస్‌సి సంక్షేమ, సాధికారత అధికారి వారి కార్యాలయం, సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణాజిల్లా, మచిలీపట్నం వారి కార్యాలయంలో స్వయంగా గానీ లేదా ఈ ఫోన్ నంబర్లను . 8121689555, 9951135108 సంప్రదించవచ్చున్నారు.

వేగంగా సచివాలయ భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి-మోపిదేవి : కొక్కిలిగడ్డ గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామాలలోని ప్రజల ముంగిటకు చేర్చడానికి సచివా లయ, గ్రామ వాలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటు చేశారు. అందుకుగాను గ్రామ సచివాలయ భవనాలను గ్రామాలలో ప్రభుత్వం నిర్మిస్తుంది. గత సంవత్సర కాలంగా నిలిచిపోయిన కొక్కిలిగడ్డ గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులను పున ప్రారంభించారు. మొదటి అంతస్తు స్లాబ్ పనులు శుక్రవారం పూర్తయ్యాయి. గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి రూ. 43.60 లక్షలు ప్రభుత్వం కేటాయించినట్లు పంచాయతీరాజ్ ఏఈ బొప్పన శ్రీనివాస్ తెలిపారు. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పైడిపాముల ప్రభాకర్ పర్యవేక్షిస్తుండగా, కాంట్రాక్టర్ బడే రామకృష్ణారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్‌-ఎస్‌ఆర్) - 2024లో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, తుది ఓటర్ల జాబితా రూపొందించడం తదితర అంశాలపై నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదానికి పంపుతామని తెలిపారు. ఈసమావేశంలో వైసిపి నుండి వై.ఆంజనేయ రెడ్డి, టిడిపి నుండి ఎల్. శివరాంప్రసాద్, బిజెపి నుండి పీవీ. శ్రీహరి, సిపిఎం నుండి డివి.కృష్ణ, సిపిఐ నుండి ఎన్. వీరభద్రరావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిటి రాజేశ్వరి పాల్గొన్నారు.

సేవాతత్పరుడు రామచంద్రరాజు మృతి

ప్రజాశక్తి - గన్నవరం, భీమవరం : పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం అజ్జరం గ్రామానికి చెందిన రిటైర్డ్ పంచాయితీ కార్యనిర్వాహణాధికారి పెనుమత్స రామచంద్రరాజు (87) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో ఉంటున్న కుమార్తె వద్దకు వెళ్లిన ఆయన వృద్ధాప్యం కారణంగా అక్కడ తుదిశ్వాస విడిచారు. ఆయనకు కుమారుడు కృష్ణంరాజు, ఇద్దరు కుమార్తెలు హైమావతి, అన్నపూర్ణ ఉన్నారు. భార్య గతంలోనే చనిపోయారు. కుమారుడు కృష్ణంరాజు కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నివాసం ఉంటుండగా, కుమార్తెలిద్దరూ హైదరాబాదులో ఉంటున్నారు. రామచంద్ర రాజు తూర్పు గోదావరి జిల్లా మల్లిపురం పంచాయితీ ఇ.ఓ.గా సుదీర్ఘకాలం పనిచేశారు. రెండుసార్లు జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీ అధికారిగా కలెక్టర్ నుండి అవార్డులు తీసుకున్నారు. అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన భౌతికకాయాన్ని శనివారం ఉదయం హైదరాబాదు నుంచి అంబులెన్స్‌లో విజయవాడకు తీసుకువచ్చి స్వర్గపురిలో అంత్యక్రియలు నిర్వహించారు.

మానవతావాది : ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, సీనియర్ నాయకురాలు అమ్మాజీ

పెనుమత్స రామచంద్ర రాజు సేవాతత్పరుడు, మానవతావాది అని, ఆయన అకాల మరణం అత్యంత బాధాకరమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, సీనియర్ నేత అమ్మాజీ అన్నారు. వివిధ పనుల నిమిత్తం పంచాయితీ కార్యాలయానికి వచ్చిన వారి సమస్యలు పరిష్కరించడంలో ఎంతో కృషి చేసేవారన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యలపై రాత్రి వరకూ విధుల్లోనే ఉంటూ సేవలందించేవారని కొనియాడారు. కమ్యూనిస్టు, ప్రజా సంఘాల ఉద్యమాలకు సైతం సహాయ సహకారాలు అందించేవారని గుర్తుచేశారు. ఇటీవల ఐద్వా చేపట్టిన రాష్ట్ర బస్సు యాత్రకూ ఆయన కుమారుడు కృష్ణంరాజు ద్వారా విరాళం అందించారని తెలిపారు. రామచంద్రరాజు మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

మేయర్, డిప్యూటీ మేయర్లు

విద్యుత్ వాహనాలతో కాలుష్య నియంత్రణ : మేయర్

ప్రజాశక్తి - విజయవాడ : ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో ఎన్‌ఆర్‌ఇడిసిఏపి సౌజన్యం తో కాలుష్య నియంత్రణ చర్యలో భాగంగా కార్-ఫ్రీ డే సందర్భంగా శుక్రవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎలక్ట్రిక్ వాహనాల అవేర్‌నెస్ యాక్టివిటీ నిర్వహించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వాయిదాల పద్ధతిలో విద్యుత్ ద్విచక్ర వాహనాలను ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. స్టేట్ నోడల్ ఏజెన్సీగా ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌ఆర్‌ఇడిసిఏపి) ఉంటుందన్నారు. ఈ పథకంలో ముందస్తుగా డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకొనేందుకు, మరిన్ని వివరాలకు ఇవి పోర్టల్లో http://evnredcap.in చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజ రెడ్డి, బెల్లం దుర్గ, అదనపు కమిషనర్ (జనరల్) శకుంతల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

డిటిసి కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో ట్రాన్స్ పోర్ట్ ఉద్యోగుల సంఘం రీజనల్ అధ్యక్షుడు ఎం. రాజు బాబు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో శుక్రవారం రీజనల్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సిహెచ్.శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వినాయకునికి జెటిసి శ్రీదేవి పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, ఐశ్వర్యం, సౌభాగ్యం, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ఎం. పురేంద్ర డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పి సీతాపతిరావు, ఆర్టీవోలు ఎ విజయసారథి, ఆర్ ప్రవీణ్, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు, ఏపి ఎన్జీఓ సంఘ నాయకులు యండి ఇక్బాల్, సిహెచ్ సతీష్ కుమార్, ఎంవిఐలు కె. రాంబాబు, వి. పద్మాకర్, డివి. రమణ, జివిఎస్ఎన్ మూర్తి, ఎ. ఉదయ శివప్రసాద్, పివి రమణ, సిహెచ్ గీతాంజలి, రవిగోపాల్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

సింగ్‌నగర్ వాసుల కష్టాలు చూతము రారండి..!

నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అజిత్ సింగ్‌నగర్ వద్ద రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని ప్రజలు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నా ప్రజాప్రతినిధులుగానీ, అధికారులుగానీ పట్టించుకోవడంలేదు. గంటల తరబడి సమయం కోల్పోతూ, ప్రయాణపు ఖర్చులు భరించలేక పలువురు ఉపాధిని కూడా కోల్పోతున్నారు. సింగ్‌నగర్, పాయకాపురం, కండ్రిక, రాజీవ్ నగర్, శాంతినగర్, వాంబే కాలనీ ప్రజలు ఎక్కువమంది కూలి పనులు చేసుకోవటం కోసం ఏలూరు రోడ్, బందర్ రోడ్, ఆటోనగర్ ప్రాంతాలతోపాటు చుట్టుపక్కల ఇళ్లల్లో పనులు చేసుకునే వారు ఎక్కువ మంది వాంబే కాలనీ రైల్వే ట్రాక్‌పై నుండి రాకపోకలు సాగిస్తుంటారు. దేవి నగర వైపుకు వెళ్లే రహదారి దగ్గర కావటంతో రోజూ వందలాది పాదాచారులు, సైకిల్‌పై వెళ్లేవారు అటుగా వెళ్లి వస్తుంటారు. అయితే ఇటీవలి కాలంలో రైల్వే లైన్ దాటి వెళుతున్న సామాన్యులపై ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున రైల్వే పోలీసులు జరిమానాలు విధించారు. వాంబేకాలనీలో రైల్వే లైన్ వద్ద ఆర్‌యుబి ఏర్పాటు చేయకపోగా జరిమానాలు విధించడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఫలితంగా అధికారులు జరిమానాలు విధించడం నిలిపివేశారు. కానీ ఆ దారిని రెండు రోజుల క్రితం జెసిబిలతో అధికారులు తవ్వేశారు. అక్కడ ఉన్న ముగురునీటి పైపులను కూడా తొలగించి ధ్వంసం చేశారు. ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలు లేకుండా చేశారు. దీంతో పేదలు పనులకు వెళ్లడానికి, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలు వెళ్లేందుకు మార్గం లేక నరకయాతన పడుతున్నారు. సరైన దారి లేక మహిళలు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా శాసనసభ్యులు మల్లాది విష్ణు నుండి, అధికారుల నుండి స్పందన కరువైంది.

రైల్వే ట్రాక్ వద్ద ధర్నా

మాట్లాడుతూ పేదల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఆర్‌యుబి నిర్మిస్తామన్న హామీని అమలు చేయడంలేదని విమర్శించారు. పైపెచ్చు ప్రజలు రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా రహదారిని ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేని ప్రజాప్రతినిధులు, అధికారులు...ప్రజలను ఇబ్బందులపాలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించాలని, తాత్కాలిక దారి సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, ఆర్‌యుబి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రైల్వే అధికారులు వందే భారత్ రైళ్ల రక్షణకు ఇచ్చే ప్రాధాన్యత ప్రజల ప్రాణాలకు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే స్థలాలను, స్టేషన్లను, రైళ్లను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపుతున్న కేంద్రం...ప్రజలకు అవసరమైన ఫ్లైఓవర్లు, అండర్ బ్రిడ్జిలు నిర్మించడంలో మాత్రం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర, స్థానిక నాయకులు కే.దుర్గారావు, ఓంకార్, రత్న కుమారి, రంగస్వామి, అప్పన్న, సూరప్పడు, యువజన నేతలు శ్యామ్, రవి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణకార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

మాట్లాడుతున్న డివి.కృష్ణ

సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. సర్క్యులర్ నెంబర్ 1214, జీఓ నెంబర్ 17ను విడుదల చేసి సంక్షేమ బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని విమర్శించారు. దీంతో పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ కార్మికుడు మరణించినా పరిహారం వచ్చే పరిస్థితి లేదని, బాధిత కుటుంబాలు వీధిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతోందని అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జనసేన నాయకులు బి రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెన్షన్, వారి కుటుంబాల్లోని పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహ నిర్మాణాలకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా కార్మికులకు పనులు లేక వారి కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. కుటుంబాలు గడవక ఇటీవల కాలంలో 28 మంది భవననిర్మాణ కార్మికులు మృతి చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ కమల మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు చేసే పోరాటాలకు తాము సంపూర్ణ మద్దతునిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ శ్రీనివాసరావు, బి గోవింద్, బి వెంకట్రెడ్డి, బివిరాజు, కొండపల్లి పరమేశ్వరరావు, ఎం బాబూరావు, కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, ఎస్‌కె జాని తదితరులు పాల్గొన్నారు.

ఎన్.సిహెచ్.శ్రీనివాస్

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : స్వరాజ్ మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను శుక్రవారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు.

పర్సు పోయినది

మైలవరం మండలం పొందుగల గ్రామనివాసి పుల్లూరు కార్తీక్ s/o శాంత కుమార్. నేను ముంబైలో మర్చంట్ నావిలో పనిచేస్తున్నాను. ఇటీవల సెలవులు రావడంతో మా గ్రామానికి వచ్చాను. పొందుగల గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై మైలవరం వెళు తుండగా నా జేబులోని పర్సు పోయింది. మార్గమధ్యంలో ఎంత వెతికినా దొరకలేదు. నా పర్సులో రూ 2000 వేలు, ఏటీఎం కార్డులు 2, (HSBC బ్యాంకు పేరుతో ఉన్నవి) పాన్ కార్డు, నావీ కి సంబంధించిన C ఫారియర్ ఐడింటి డాక్యుమెంట్ (s I'd) కార్డులు కలవు. అవి నాకు చాలా ముఖ్యమైనవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబర్కు 8639752361 తెలుపగలరు.

మహారాజశ్రీ మచిలీపట్నం మూడవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు నందు
ఐ.ఎ. 329/2023 ఇన్ ఓ.యస్. 389/2023

బిట్వీన్
సంగా ప్రసాదు ... పిటీషనర్ / వాది
మరియు
పిప్పళ్ళ వెంకటేశ్వరరావు .... రెస్పాండెంట్ / ప్రతివాది
టు
పిప్పళ్ళ వెంకటేశ్వరరావు, తండ్రి లేటు రాజారావు, డోర్ నెం. 15/207/43-ఎ, మాచవరం, మచిలీపట్నం.

పై నెంబరు ఐ.ఏ. 329/2023 ఇన్ ఓ.ఎస్.నెం. 389/2023 నందు మీరు రెస్పాండెంట్ అయివున్నారు. మీకు పై నెంబరు పిటీషన్ నందు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు పై నెంబరు పిటీషన్‌ను ది. 19-10-2023 వాయిదా అయివున్నది. కావున మీరు పైన తెలిపిన తేదీన శ్రీ కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరయి మీరు స్వయంగా గానీ, మీ వకీలుద్వారా గానీ మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేదీ: 19-10-2023
మచిలీపట్నం యం.పి.కొండయ్య
22-9-2023 పిటీషనరు తరపు న్యాయవాది.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 26/2022

బిట్వీన్ :
ఆరేపల్లి వెంకట కోటేశ్వరరావు .... వాది
మరియు
1. ఆరేపల్లి రాజ్యలక్ష్మి
2. ఆరేపల్లి శివమ్మ
3. ఆరేపల్లి శ్రీనివాసరావు
4. ఆరేపల్లి ధర్మావతి
5. మరీదు నాగమణి
6. బెజవాడ అనురాధ .... ప్రతివాదులు

టు : 6వ ప్రతివాది :
బెజవాడ అనురాధ, భర్త : రాఘవేంద్రరావు, డోర్ నెం. 2-101, హనుమాన్‌గుడి వద్ద, పురిటిపాడు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో 6వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 08-11-2023నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేదీ : 08-11-2023
మచిలీపట్నం పోతుల మురళీకృష్ణ
22-9-2023 వాది తరపున న్యాయవాది.

BEFORE THE HONOURBLE A.P. STATE CONSUMER DISPUTESREDRESSAL COMMISSON AT : VIJAYAWADA
F.A. No. 368 of 2023

Between:
The Branch Manager, Vajarankura Chit Funds PVT.LTD., Rep. By its Branch Manager, Sri Chadalavada Venkateswara Rao .... Appellant/ 1st Opposite party
And
1) M/S K S Providers Rep by its Managing Partner Kondaveeti Srinivasa Rao & another .... Respondents
To
1)M/S K S Providers, 1st Respondent Rep. by its Managing Partner Kondaveeti Srinivasa Rao, Resident of D.No.31-23-3, Main Road, Maruthinagar, Vijayawada-520004.(Complainant)

Please take Notice in the above Appeal filed for Appellant against the Respondents, for set aside the order dated 17-05-2023 in C.C.No.148 of 2017 passed by the District Consumer Dispute Redressal Commission-II, Vijayawada, Krishna District. The Hon'ble Commission ordered Notice to you and posted to 25-10-2023 for your appearance. So you are hereby to appear before the above Hon'ble Commission on 25-10-2023 at 10.30 a.m. in person or through your Advocate in the above appeal, failing which the matter will be decided in your absence.

(By order of the Commission)
Date of Adjournment : 25-10-2023
T. Anjaneyulu,
Advocate, Vijayawada.

పదో రోజుకు రిలే దీక్షలు

గుడివాడలో...

అవనిగడ్డలో..

పమిడిముక్కలలో..

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 10వ రోజు రిలే నిరహరదీక్షలను తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న యువత నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోవాడ శివా, టిఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు జబీన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సింగవరపు ప్రభాకర్, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు రెడ్డి షణ్ముఖ, నియోజవర్గ ఉపాధ్యక్షులు దొండపాటి మహేష్, గుడ్లవల్లేరు మండల తెలుగుయువత అధ్యక్షులు అట్లూరి స్వరూప్, గుడివాడ రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రే వెంకటగిరి, నందివాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పంది దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా పోస్టుకార్డుల ఉద్యమం

అక్రమ అరెస్టు అయ్యి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న నారా చంద్రబాబు అండగా మేము ఉన్నమంటు మాజీ ఎమ్మల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక తపాలశాఖ కార్యాలయంలోని పోస్టు బాక్స్‌లో బాబు తోనే మేమంతా అంటూ గుడివాడ నియోజకవర్గం టిడిపి నాయకలు పోస్ట్ కార్డుల ద్వారా మద్దతు తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు శుక్రవారం పదో రోజుకు చేరుకున్నాయి. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మేము సైతం బాబుతో అనే నినాదంతో పార్టీ కార్యాలయం ఎదుట దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ దీక్షలను మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దీక్షకు కూర్చున్న వారికి నల్ల కండువాలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బచ్చు రఘునాథ ప్రసాద్, బండే రాఘ,వ మెరుగు సోమిరెడ్డి, దాసినేని శ్రీనివాస్‌రావు, బచ్చు మల్లికార్జున్ రావు, బడే సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమన్‌జంక్షన్** : మచ్చులేని వ్యక్తి చంద్రబాబు నాయుడిపై కుతంత్రాలతో జగన్ అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మూల్పూరి సాయి కల్యాణి మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ ను నిరసిస్తూ, నిరసనలో భాగంగా శుక్రవారం హనుమాన్ జంక్షన్ లోని తన నివాసంపై నల్ల బెలూన్లు ఎగుర వేశారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : దళిత సంఘాల ఆధ్వర్యంలో వీరంకిలాకులలో టిడిపి పామర్రు ఇంచార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, గురువిందపల్లి శ్రీనివాసరావు, ఆలీ, మర్రివాడ గ్రామ సర్పంచ్ ఒంపు కడవల ఫ్రాన్సిస్, మట్ట అమత బాబు ,కొల్లూరు బాబ్జి, ఎలీషా, మరియమ్మ, సీతమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగం కేసులో జైలు

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వ పాఠశాలలో నిధులను దుర్వినియోగం చేసి సొంతానికి వాడుకున్న కేసులో నేరం రుజువు కావడంతో హెచ్ఎం తాడి ప్రసాద్‌కి మూడు నెలలు జైలు శిక్ష, పదివేల జరిమాన విధిస్తూ గన్నవరం 12యంయం కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే..2017వ సంవత్సరంలో ఉంగుటూరు మండలం తేలప్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్ఎం గా పనిచేసిన తాడి ప్రసాద్ స్కూలు అభివద్ధి నిధులు రెండు లక్షల రూపాయలు సొంతానికి వాడుకుని అవినీతికి పాల్పడ్డాడు. అప్పట్లో విద్యాశాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఉంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసారు. అధికారి ఇచ్చిన ఫిర్యాదుపై ఉంగుటూరు పోలీసులు కేసు నమోదు చేయగా, తదుపరి దర్యాప్తు పూర్తి చేసి గన్నవరం అదనపు మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేసారు. ఈ కేసు లో విచారణ చేసిన న్యాయస్థానం ముద్దాయి పై నేరం నిరూపణ కావడం తో, ముద్దాయికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, 10 వేల రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని క్రమంలో 3 నెలలు అదనంగా జైలు శిక్ష అనుభవించాల్సిందిగా కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కోర్ట్‌లో గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

ముగ్గురు సిఐలకు స్థానచలనం

కృష్ణాప్రతినిధి : జిల్లాలో ముగ్గురు సీఐ లకు స్థానచలనం చేస్తూ డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీసు జీ వీ జీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుడివాడ సిసిఎస్ లో పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిహెచ్ సతీష్ కుమార్ ను చిలకలపూడి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టరుగా, చల్లపల్లి సిఐగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న బిబి రవికుమార్ ను ఏలూరు విఆర్ కు, వెస్ట్ గోదావరి జిల్లా, భీమవరం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టరుగా పని చేస్తున్న సిఐ సిహెచ్ నాగప్రసాద్‌ను చల్లపల్లి సిఐగా బదిలీ అయ్యారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి బస్సు సర్వీసు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ డిపో నుండి అరుణాచలం పుణ్యక్షేత్రం వరకు వివిధ పుణ్యక్షేత్రాలను కలుపుకొని నడుస్తున్న సర్వీస్కు అదనంగా మరో టూర్ సర్వీసు నడుపుటకు నిర్ణయించినట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేటట్లుగా భక్తులు ప్రజల కోరిక మేరకు కొత్త సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ స్పెషల్ సర్వీస్ ప్రముఖ పుణ్యక్షేత్రాలైన బ్రహ్మంగారిమఠం, మహానంది, అహోబిలం, యాగంటి, అలంపూర్ జోగులాంబ దేవాలయం, మంత్రాలయం, శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయం, శ్రీశైలం, త్రిపురాంతకం, కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయం మొదలైన క్షేత్రాలు దర్శనకు కొత్త సర్వీసు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇతర ముఖ్యమైన వివరాలకు 7674859427 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించవలసినదిగా డిపో మేనేజర్ తెలిపారు.

దాతల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం నారయ్య అప్పారావుపేట ఎంపీపీ పాఠశాలకు లక్ష రూపాయల విలువ గల బెంచీలు, పాఠశాల వరండాకు ఒక ప్రత్యేక గ్రిల్ దాత మొవ్వ శకుంతల ఏర్పాటు చేయగా శుక్రవారం వాటిని ప్రజాప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు ప్రారంభించారు. దాతను శాలువాతో ఉపాధ్యాయులు సన్మానించారు. ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారులు-1 వెంకటేశ్వ రరావు, మండల విద్యాధికారి 2.. జె. సాంబశివరావు, పొట్టి పాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీ ప్రసాద్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నారయ్య అప్పారావు, ప్రధాన ఉపాధ్యాయులు దుర్గ, మరియు గ్రామ సర్పంచ్ నాగరాజు, సి ఆర్ పి లు ఇందిర, అమిత తదితరులు పాల్గొన్నారు.

శకుంతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సుపరిపాలన కోసమే పొత్తు : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించి సుపరిపాలన స్థాపించేందుకే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తు ప్రకటించారని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు తెలిపారు, శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అరెస్టు అనంతరం రాష్ట్ర రాజకీయాలు శరవేగంగా మార్పు చెందాయని తమ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లి చంద్రబాబు నాయుడు పరామర్శించి వారికి మద్దతు తెలుపుతూ అక్కడ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఎన్నికల పొత్తు ప్రకటించడం సంచలనాన్ని సష్టించింది అన్నారు. అధికార వైసిపికి ఇతర పార్టీలో ఉన్న టికెట్ ఆశావాహులకు మింగుడు పడని విషయమే అయినా సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో తమ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ప్రతి కార్యకర్త నాయకుడు కూడా పనిచేయాలన్నారు.

ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని ఉపాధ్యాయులకు జిల్లా నోడల్ అధికారి మహమ్మద్ దావూద్, పి. శివాజీ శుక్రవారం మండల కేంద్రమైన పెదపారుపూడి ఎంపీ యూపీ పాఠశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టూడెంట్స్ టాబ్స్ వినియోగంలో సమస్యలు, సద్వినియోగం సంబంధించిన విషయాలపై ముఖ్యంగా ట్యాబు ఉపయోగించేటప్పుడు ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలను ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇండియన్ బ్యాంకు రిటైర్డ్ క్యాషియర్, అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా నాయకులు మేరుగు వెంకటేశ్వరరావు మృతి తీరని లోటు అని పలువురు అన్నారు. చల్లపల్లి కోమలానగరులో శుక్రవారం ఉదయం ఆయన స్వగహంలో గుండెపోటుతో మరణించారు. వేంకటేశ్వరరావు భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు మధ్యాహ్నం సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటేశ్వరరావు మృతి వార్త తెలుసుకున్న సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు, జెడ్పిటిసి సభ్యురాలు రాజుల పార్టీ కళ్యాణి, మాజీ విశ్రాంత ఉద్యోగి దళిత నాయకుడు దాసి సీతారామరాజు, కిషోర్, ఉపాధ్యాయుడు కైతే పల్లి దాసు స్థానిక వైసీపీ నేతలు ఆయన పాదయా దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

మహిళా బిల్లు ఆమోదం పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత 13 సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న మహిళా బిల్లు ఎట్టకేలకు పార్లమెంట్లో ఆమోదించడం పట్ల జిల్లా రచయితల సంఘం సభ్యులు దివి ఝాన్సీ, సింహాద్రి పద్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా రూపొందించిన మహిళా బిల్లు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చట్టసభల్లో వారికి సముచిత స్థానం కల్పించేలా బిల్లును ప్రవేశపెట్టడం శుభప రిణామమన్నారు.

చవితి ఉత్సవాల్లో అన్నసమారాధన

ప్రజాశక్తి-ఉయ్యూరు : గణేశరాత్రులు పురస్కరించుకుని స్థానిక కాకాని పార్కు సెంటర్, చింతలతోట వినాయక చవితి మండపాల వద్ద శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. కాకాని పార్కుసెంటర్లో లయన్స్ క్లబ్ జోనల్ చైర్పర్సన్ రామసత్యకిషోర్, శివాలయం చైర్మన్ కుటుంబరాజు అన్న సమారాధన ప్రారంభించారు. చింతలతోట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్యర్యంలో ఏర్పాటుచేసిన అన్నసమారాధనకు భక్తులు పెద్దయెత్తున తరలివచ్చారు. వాకర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సభ్యులు చింతలతోట అసోసియేషన్ సభ్యులు సేవలందించారు.

శ్రీ హిరణ్య అలంకారంలో దర్శనం : ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం గణపతి నవరాత్రి మహోత్సవాల భాగంగా 5వ రోజు శ్రీ హిరణ్య గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్య నారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

బోకినాలలో అన్నదానం : ఉంగుటూరు : ఉంగుటూరు మండలం బోకినాల గ్రామంలో వినాయక నవరాత్రులు సందర్భంగా 5వ రోజు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు అరుమాళ్ళ వెంకట కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ కమిటీ, తెలుగు యువత బి.ప్రసాద్, కార్తీక్, శంకర్, నాగరాజు, గోపాల్ , గోపీచంద్ , వి.యుగంధర్, జి. అజయ్, జి. గోపీనాథ్, జి. రాజ్ కుమార్, జి. నవీన్ పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో ఉత్సవాల్లో పాల్గొన్న కృష్ణారెడ్డి

పనులను పరిశీలిస్తున్న ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు

మట్టి తరలింపు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం కేశఖండన శాల ప్రధాన రహదారిపై కొంతకాలం క్రితం కొండచరియలు విరిగిపడిన నేపథ్యంలో దేవస్థానం ఆధ్వర్యంలో కొండను పైనుండి తొలగించే పనులు చేపట్టారు. శుక్రవారం దుర్గాఘాట్ ఎదురుగా జరుగుతున్న కొండ ప్రాంతంలో మట్టి తొలగింపు పనులను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.రమాదేవికి చైర్మన్ కర్నాటి రాంబాబు తెలిపారు. అనంతరం గుణదలలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో సిబ్బంది వసతి గృహ సముదాయంలో వినాయక చవితి మహోత్సవంలో భాగంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్‌టిసి స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురంలోని కార్మిక శాఖ స్థలంలో వైసిపి జిల్లా కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో దానికి పక్కనే గల ఆర్టీసీకి స్థలంలో విద్యుత్ స్తంభాలు నిర్మాణం చేయటం అలాగే ఆర్టీసీ వారి కాంపౌండ్ వాల్ పగులకొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ అధికారుల అడ్డుకుని, ఫిర్యాదు చేశారు. దీంతో 'ప్రజాశక్తి'లో వచ్చిన వార్తపై స్పందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశం మేరకు పశ్చిమ ఎంఆర్‌ఓ లక్ష్మి శుక్రవారం ఆర్టీసీ స్థలాన్ని పరిశీలించారు. విద్యాధరపురంలోని చెరువు సెంటర్ సమీపంలోని కార్మిక శాఖ స్థలంలో వైఎస్ఆర్‌సిపి ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణ నేపథ్యంలో షెడ్డు ఏర్పాటు పనులను ఈనెల 21వ తేదీ గురువారం చేపట్టారు. అయితే కార్మిక శాఖ స్థలం పక్కనే వున్న ఆర్టీసీ శాఖకు చెందిన స్థలం ఉంది. సంబంధిత ఆర్టీసీ అధికారులకు తెలియకుండా ఆర్టీసికి చెందిన ప్రహరీగోడను కూల్చివేసి, వారికి చెందిన స్థలంలో విద్యుత్ స్తంభాలు నిర్మించటంతో ఆర్టీసీ వర్క్‌షాపు మేనేజర్ సత్యనారాయణ, సిబ్బంది అక్కడకు చేరుకుని అడ్డుకున్న విషయం విధితమే. ఈ మేరకు శుక్రవారం ఎంఆర్‌ఓ లక్ష్మి, సర్వేయర్లు, ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులు, ఆర్టీసీ వర్క్‌షాపు మేనేజర్ పర్యవేక్షించారు. అయితే కార్మిక శాఖకు పక్కనే గల ఆర్టీసీ శాఖకు చెందిన స్థలంలో విద్యుత్ స్తంభాలు వేసిన నేపథ్యంలో స్థలం కొలతలు వేయటానికి ఆర్టీసీ స్థలం గుంతలమయం, నీళ్లు ఉండటంతో సర్వేయర్లు కొలతలు వేయటం కురదలేదు. స్థలం గుంతలు పూడ్చి సరిచేసిన తరువాత సర్వేయర్లతో కొలిస్తే కార్మిక శాఖ స్థలం, ఆర్టీసీ స్థలం ఎంతవరకూ ఉంది అనేది తెలుస్తుందని, దానిపై ఏమి చేయాలనేది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల ప్రదర్శన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు నిర్వహించిన కార్యక్రమంలో తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్ కొండపల్లి మున్సిపాలిటీకి కషి చెయ్ అనే నినాదాలతో వీధులలో ప్రదర్శన నిర్వహించారు. రోడ్ల మీద చెత్త వేయకండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుంచి ఫెర్రీ రోడ్డు మొత్తం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేస్త్రిలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

'వరుణ్ మోటార్స్'లో మెగా రక్తదాన శిబిరం

అవయవదానంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, రక్తదానం ప్రాణదానం వంటిదని వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి. సత్యనారాయణ అన్నారు. వరుణ్ మోటార్స్ అధినేత ప్రభుకిషోర్ పుట్టిన రోజు సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల వరుణ్ మోటార్స్ షోరూమ్ నందు రక్తదాన శిబిరం, మొక్కల పంపిణీ, అవయవదానంపై అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. తొలుత ఈ రక్తదాన శిబిరాన్ని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ జెఎన్.శంకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ వరుణ్ మోటార్స్ సంస్థ సామాజిక సేవలో ముందుంటుందని తెలిపారు.ఇందులో భాగంగానే తమ సంస్థ ఛైర్మన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. తమ సంస్థ ఉద్యోగులతో పాటు పేద ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో తమ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత క్లినిక్‌లను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా ఎంతో మందికి అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రక్తదాన ఆవశ్యకతను తెలియచేయాలనే ఉద్దేశంతో, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలలోని తమ సంస్థలలో పనిచేసే సిబ్బంది ద్వారా సుమారు మూడు వేల యూనిట్లు రక్తాన్ని సేకరించాలని నిర్ణయించామని ఇందులో భాగంగానే అన్ని చోట్ల రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నగరాన్ని పచ్చదనం చేయాలనే ఉద్దేశంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు తెలిపారు. చిన్న పిల్లల్లో క్యాన్సర్ అనే అంశంపైన, అవయవదానంపైన అవగాహనా సదస్సు కూడా తమ సంస్థ లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబిలి, హరితతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పూర్వపు ప్రిన్సిపాల్ డాక్టర్ ఫి.ఎస్.ఎన్.మూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షులు లయన్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవయవదానంపై ర్యాలీలో పాల్గొన్న వరుణ్ మోటార్స్ సిబ్బంది

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నేటి పర్యావరణ పరిస్థితులను అర్థం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ నడవవలసిన సమయం అసన్నమైందని జన శిక్షణ సంస్థాన్ చైర్మన్ డాక్టర్ ఎన్. విద్యాకన్నా అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో గోరా సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహనా సదస్సు శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మానవ మనుగడ పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని కోరారు. ఓజోన్ పొర క్షీణత గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుందని వాటి పరిణామాలు మనందనం అనుభవిస్తున్నామని అన్నారు. గోరా సైన్స్ సెంటర్ డైరక్టర్ జి.. నియంత మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పర్యావరణం ఎడల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు విజయవాడ ఇన్నర్ వీల్ సభ్యులు సరోజ, రాధిక, మణిప్రభ, గ్రీష్మ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రశ్మి, డాక్టర్ మారు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యాకన్నా

ఆటోమోటివ్ సర్వీసు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని నగరంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి ఒక ప్రకటనలో తెలిపారు. అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి అన్నారు. ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు సేవలను అందించేందుకు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా టిప్పర్లు, ట్రావెల్ బస్సులు, ఐసివి గూడ్స్ వాహనాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని కస్టమర్ అవసరాల రీత్యా ఈ వర్క్‌షాపును స్థాపించినట్లు తెలిపారు. వాణిజ్య వాహనాల వర్క్‌షాపులో అగ్రగామిగా ఉందని తెలిపారు. అశోక్ లేలాండ్ ఒయక్క బెస్ట్ ఇన్ క్లాస్ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలపై పూర్తి స్థాయి సర్వీసును అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు సంగీ ఎంపిక

ప్రజాశక్తి-వత్సవాయి

రాష్ట్రస్థాయిలో స్కూల్ గేమ్స్ పోటీలలో వత్సవాయి జిల్లా పరిషత్తు హై స్కూల్ విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో నిర్వహిస్తున్న పోటీలలో గుడివాడలో ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 61వ స్కూల్ గేమ్స్ 17 ఇయర్స్ విభాగంలో జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి రాయపాటి సాదు సుందర సంగీ పాల్గొని 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని వ్యాయామ ఉపాధ్యాయులు మార్కపూడి బాబురావు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

ఒత్తిడి తట్టుకోలేకే ఆత్మహత్యలు

అవగాహనా సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రసుత సమాజంలో రోజురోజుకూ మానసిక ఆందోళనలు, సమస్యలు పెరుగుతున్నాయని వాటి కారణంగానే ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుందని డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రత్న కిషోర్ కొండవీటి అన్నారు. లబ్బీపేటలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగతం ఆధ్వర్యంలో 'వరల్డ్ సుసైడ్ ప్రివెన్షన్ వీక్' సందర్భంగా శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి నలభై సెకన్లకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు ఆర్థిక, వ్యక్తిగత, మానసిక కారణాల వల్ల ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు. జీవితాన్ని సంతోషంగా గడపాలంటే మానసిక ఒత్తిడిలను తట్టుకునే శక్తి సామర్థ్యాలను కలిగిఉండాలనీ, తద్వారా ఆత్మహత్యలకు పాల్పడే వారిని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రతి మనిషి తాను చేసే పనిలో సంతోషాన్ని వెతుక్కోవాలని ఒకవేళ వారికి కావాల్సింది దక్కకపోతే ఆవేదనకు గురై ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోకూడదని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ టి. విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వీటి నుండి బయటపడిదిశగా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా కొంత వరకు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. కల్పన మాట్లాడుతూ డిప్రెషన్ బారిన పడిన వారిని ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన కలిగిన వారిని ముందుగానే కనిపెట్టి కౌన్సిలింగ్ ద్వారా వారిలో మార్పును తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కె.సరళ, టి. నాగరాణి, జి.జోత్స్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రత్నకిషోర్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.